మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త



### ఆలయ ప్రతిష్టను రోడ్డున పడేయొద్దు : ఇవో

**పాపన్నపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని ఏడు పాయల వనదుర్గా భవాని మాత ఆలయ ఇఒ సార శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. ఆదివారం ఆలయ ఆవరణలోని పాత ఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇఒ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న తనను ఇక్కడి నుంచి బదిలీ చేయించేందుకే ఉద్దేశపూర్వకంగానే తనను బదనాం చేస్తున్నారని, రహస్య సమాచారిన్ని పనిగట్టుకుని బహిర్గతం చేశారని విచారం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు బంగారం, వెండి ఆభరణాలను తూకం వేయించి మెంట్ కాంపౌండ్‌లో బంగారం, వెండిని కరిగించి బ్యాంకులో రహస్యంగా దాచే విషయాన్ని బాధ్యతగల వారే బహిరంగ పర్చడం సరికదాని హితువు పలికారు. శుక్రవారం బంగారాన్ని మింట్ కాంపౌండ్ నుంచి బరామత్తు చేసుకునే సమయం ఎక్కువ కావడంతో మెదక్ పట్టణానికి చేరుకునే సరికి రాత్రి 10 కావడంతో బ్యాంక్ మేనేజర్ అందుబాటులో లేని కారణంగా తన ఇంట్లో పోలీసుల సంరక్షణతో భద్రపర్చినట్లు, తిరిగి వెకువ జామునే బ్యాంక్ లాకర్‌లో భద్రపర్చినట్లు వెల్లడించారు. రాజకీయ లబ్దికోసం తనను బదనాం చేయడం సరికాదని హితువు పలికారు.

### కలెక్టర్ జోక్యం చేసుకోవాలి-ఇఓను సస్పెండ్ చేయాలి

-మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ ఆభరణాలకు భద్రత లేకుండా తరలింపు వ్యవహారంలోఇఒపై మెదక్ జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఆలయ ఇఒ కోట్ల రూపాయల విలువ చేసే ఆలయ ఆభరణాలను తన ఇంట్లో పెట్టుకోవడం నిబంధనల ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. ఆభరణాలను తన ఇంట్లో పెట్టుకోవడంత పాటు దేవన్న అనే వ్యక్తి ఎవరో సమగ్రమైన విచారం జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆలయం విషయంతో ఇంత తతంగం జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే వివరణ ఇవ్వకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బంగారు ఆభరణాల తరలింపు, ఆలయ ఇఒ దేవన్న అన్న మాటపై వివరణ ఇవ్వాలని, లేకుంటే నూతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ఓటరు జాబితా సవరణ పనులు

## వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** సీనియర్ సిటిజన్స్, పీడబ్ల్యూడీ, మహిళా, ఎస్సీ, ఎస్టీ ఓటర్ల నమోదుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఓటరు జాబితా సవరణ పనులు వేగ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జిల్లా లోని మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికా రులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా స్వీకరించిన ఫారం-6 దరఖాస్తులను బీఎల్‌వోలు వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఫారం-7, 8 దరఖాస్తులను బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు ఇంటింటికీ వెళ్లి పరిశీలించి ఓటరు జాబితాలో నమోదు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ప్రతి ఓటరు తన ఓటును యాప్ ద్వారా పరిశీలించుకునేలా బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లు చైతన్యం చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో పన్నులు కట్టిన వారు ఆయా పోలింగ్ స్టేషన్లలో నమోదు అయ్యారా లేదా అన్ని వివరాలు సరిచూడాలన్నారు. రిటర్నింగ్ అధికారులు డీఎస్పీలతో సమావేశమై ఎన్నికల వ్యయంపై సమీక్ష జరిపి ఆయా నియోజకవర్గాల పరిధిలో ఆరు నెలలుగా జరిగిన పెద్దమొత్తం నగదు లావాదేవీలు వివరాలు సేకరించాలన్నారు. నియోజకవర్గంలో పరిధిలోని క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వివరాలు, రూట్ మ్యాప్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా నుండి తప్పుగా తొలగించిన ఓటర్ల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తిరిగి నమోదు చేయాల న్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో పీడీ డీఆర్‌డీవో శ్రీనివాస్, డీడబ్ల్యూవో బ్రహ్మాజీ, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు, ఈఆర్‌వో, ఏఈఆర్‌వోలు, సంబంధిత ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రిన్సిపల్‌గా శ్రీనివాస్

**మిరుదొడ్డి, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ జూని యర్ కళాశాల ఉత్తమ ప్రిన్సిపల్‌గా మిరుదొడ్డి ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.శ్రీనివాస్ ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో 11 మంది ఉత్తమ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ ఎంపిక కాగా సిద్దిపేట జిల్లా నుంచి మిరుదొడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్ ఎంపిక కావడంపట్ల అధ్యాపక బృందం చంద్రయ్య, రామచంద్రయ్య, చిన్నోదేవి కన్నయ్యలు హర్షం వ్యక్తం చేశారు.

### మాజీ మంత్రి గీతారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాజీ మంత్రి గీతారెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** గీతారెడ్డిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం కాంగ్రెస్ నాయకులు హైద్రాబాద్‌లోని నివాసంలో కలుసుకుని ఆరోగ్య పరిస్థితిని అడగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు గీతారెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. కార్య క్రమంలో జహీరాబాద్, మొగుడంపల్లి ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, ప్రియాంక గుండారెడ్డి, జహీరాబాద్, న్యాల్‌కల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే భీమయ్య, నాయకులు గోపాల్, హర్షవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, జాఫర్ మల్లికార్జున్‌రెడ్డి, జమ హర్షద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

### నీట్‌లో సీటు పొందిన విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న టీబేస్ నాయకులు

**జహీరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** నీట్‌లో ఎంబిబిఎస్ సీట్లు పొందిన విద్యార్థులను టీబేస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మా నించారు. పట్టణంలోని బంజార భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో సీట్లు అందుకున్న గిరిజన విద్యార్థులకు (సాయి ప్రణీత్ చౌహాన్, బిఆర్ మురళీ ధర్, విజయకుమార్, అరుణ్‌కుమార్, ఆదిత్య రాథోడ్, సన్మానం అందించి అభినందించారు. కార్యక్రమంలో టీబేస్ నాయకులు తుకారంచౌహాన్, హన్మంతుపవార్, తులసీరామ్‌రాథోడ్, అర్జున్‌చౌహాన్, తుకారంచౌహాన్, హన్మంతుపవార్, డాక్టర్ సునీల్‌కుమార్‌పవార్, రమేష్ బానోత్, దేవిసింగ్ రాథోడ్, హీరాలాల్ చౌహాన్, చంద్రు రాథోడ్, సుభాష్ రాథోడ్, జైసింగ్ చౌహాన్, నాను సింగ్, హీరాలాల్ పవార్, థల్‌సింగ్, జైసింగ్ ,సరిత పవార్, ఉమేష్, టోగు జాదవ్, రామ్‌సింగ్, మీరా రాథోడ్, పాండు పవార్ సికిందర్, సతీష్ రాథోడ్ పాల్గొన్నారు.

### పోలింగ్ కేంద్రాలను సందర్శించిన తహసీల్దార్

**మర్కుక్, సెప్టెంబర్ 3 (ప్రభాతవార్త):** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మర్కుక్ మండల పరిధిలోని దామరకుంట, వరదరాజ్‌పూర్ గ్రామాల్లోగల పోలింగ్ కేంద్రాలను ఆదివారం తహసీల్దార్ చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని 304, 305, 307 పోలింగ్ కేంద్రాలను సంద ర్శించి ఓటర్ లీస్టు, రికార్డులు, పోలింగ్ భవనంలోని వసతులను పరిశీ లించడంతోపాటు బూత్‌స్థాయి అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, అలాగే ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు లీస్టులో ఏమైనాపొరపాట్లు ఉన్నట్లయితే సరిచేసుకోవాలని సూచించారు.



దామరకుంటలో ఓటరు లీస్టును పరిశీలిస్తున్న తహసీల్దార్ చంద్రశేఖర్

## టికెట్ల కేటాయింపుపై ఆశావహుల్లో ఉత్కంఠ

### ఎవరిని కరుణిస్తుందో..ఎవరిని బుజ్జగిస్తుందో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం



**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపు రోజు రోజుకూ ఓ కొలిక్కి వస్తుండడంతో జిల్లాలోని ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. గతంలో ఎన్నాడు లేని విధంగా ఈసారి జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, హుస్నా బాద్, దుబ్బాక నియోజకవర్గాల నుంచి టికెట్‌ను ఆశిస్తూ 34మంది అశావహులు దరఖాస్తులు చేసుకు న్నారు. కాంగ్రెస్‌పార్టీ అధిష్టానం టికెట్ల కేటాయింపు వడపోత కార్యక్రమం ప్రారంభించడంతో చాంతడంత జాబితలో టికెట్ ఎవరిని వరిస్తుందోనని పార్టీ శ్రేణు లు ఆత్రుతతో ఎదురు చూస్తున్నారు. సిద్దిపేట 15, గజ్వేల్ 8, హుస్నాబాద్ 6, దుబ్బాక నుంచి 5గురు చొప్పున పార్టీ టికెట్‌ను అశిస్తూ దరఖాస్తులు చేసు కున్న విషయం తెలిసిందే. టికెట్‌ను దక్కించుకోవ డానికి ఆశావహులు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తు న్నారు. పార్టీ అధిష్టానంలో తమకు ఉన్న పరిచ యలు, బడా నాయకులను కలిసి ఈ సారి తనకు టికెట్ వచ్చేలా చూడాలని వేడుకుంటున్నట్లు తెలు స్తుంది. దీంతో జిల్లాలో టికెట్ ఎవరిని వరిస్తుం దోనని ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులు మాత్రం టికెట్ మా నాయకుని కంటే మా నాయకునికే వస్తుందని ఛాలెంజ్‌లు విసురుకుం టున్నారు. బిఆర్ఎస్ కంచుకోటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుమాట అటుంచితే టికెట్ కోసం మాత్రం పెద్ద సంఖ్యలో ఆశావహులు దరఖాస్తులు చేసుకోవడం విశేషం. సిద్దిపేట నుంచి 15 మంది ఆశావహులు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అందు లో కొంత మంది చోటా మోటా నాయకులు సైతం ఉన్నారు. గతంలో టికెట్ వచ్చినట్లే వచ్చి టిజెఎస్ పొత్తులో భాగంగా చే జారిపోయిన ప్రస్తుత టిపిసిసి సభ్యులు సీనియర్ నాయకులు దరిపల్లి చంద్రం, గతంలో రెండు పర్యాయలు పోటీ చేసిన తాడూరి శ్రీనివాస్‌గౌడ్, మరో సీనియర్ నాయకుడు టిపిసిసి చేనేత విభాగం అధ్యక్షులు, మాజీ ఎఎంసి గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి).

గత ఎన్నికల్లో టికెట్‌ను అశి ంచిన ప్రస్తుత టిపిసిసి ప్రధాన కార్యదర్శి పూజల హరికృష్ణ, డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మ, మీసం నాగరాజుతో పాటు గత ఎన్నికల్లో టిజెఎస్ నుంచి పోటీచేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మర్కంటి భవానిరెడ్డి, మహేందర్‌రావు, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బొమ్మల యాదగిరితో పాటు మరో ఏడుగురు దరఖాస్తులు చేసుకున్నారు. దీంతో సిద్ది పేట టికెట్ కేటాయి ంపు పార్టీ అధిష్టానానికి కొంత తలనొప్పిగా మారే పరిస్థితి నెలకొందని పార్టీ శ్రేణులు అంటున్నారు. దరిపల్లి చంద్రం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు పార్టీలోని పలువురు పెద్దల అశీస్సులతో టికెట్ తనకే వస్తుందన్న ధీమా లో ఉన్నారు. టికెట్ తన కంటే తనకే వస్తుందని పూజల హరికృష్ణ, డాక్టర్ లక్కరసు సూర్యచంద్ర వర్మ, గూడూరి శ్రీనివాస్ ఎవరి ధీమాలో వారు ఉన్నారు.

గజ్వేల్ నుంచి 8 మంది అశావహులు దర ఖాస్తులు చేసుకున్నప్పటికి ప్రస్తుత డీసీసీ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డికి టికెట్ వస్తుందని పార్టీ శ్రేణు లు జోరుగా ప్రచారం చేసుకుంటున్నారు. హుస్నా బాద్ నుంచి ఆరుగురు అశావహులు దరఖాస్తులు చేసినప్పటికి మాజీ ఎంపి పొన్నాం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఇద్దరిలో ఎవరికో ఒకరికి టికెట్ దక్కే అవకాశాలు ఉన్నాయి. దుబ్బాక నుంచి ఐదుగురు దరఖాస్తు చేసుకోగా గత ఎన్నికల్లో పోటీ చేసిన అ పార్టీ సీనియర్ నాయకులు, స్వర్గీయ మాజీమంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డికే టికెట్ దక్కే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. పార్టీ అధిష్టానం ఎవరిని కరుణిస్తుందో ఎవరిని బుజ్జగిస్తుందో కొద్ది రోజుల్లోనే తెలనుండడం తో అశావహులు మాత్రం తన కంటే తనకే టికెట వస్తుందన్న ధీమాలో ఉన్నారు.



మాట్లాడుతున్న రాజు

### ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు

**చిన్నశంకరంపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని బిఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. ఆదివారం ఆయన మాట్లా డుతూ ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆభరణాలపై ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలపై బిజెపి, కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు తగదన్నారు. గతంలో ఉన్న అభివృద్ధి నేడు జరిగిన అభివృద్ధిని చూసి మాట్లాడాలన్నారు. ఏడుపాయల అమ్మ వారి గుడి నేడు ఎలా ఉందో, అభివృద్ధి ఎలా చెందిందో పరిశీలించాల న్నారు. జిల్లా అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పోట్లాడి మరి అదనపు నిధులను తీసుకోచ్చారన్నారు. అలాంటి నాయకురాలిపై నిందలు వేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే అంటే గిట్టని వారు, ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతు న్నారన్నారు. పూటకో పార్టీ మారే నాయకులకు సమాదానం చెప్పాల్సిన పని లేదని, లేనిపోని నిందలు వేస్తే సహించేది లేదన్నారు. మాటి మాటికి ఎమ్మెల్యే అవినీతికి పాల్పడ్డారని అంటున్న వారు వారికి దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలన్నారు. ప్రజలకు సేవ చేస్తున్న నాయకురాలు మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపోందారని, ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి అవకాశం కల్పించారన్నారు. ఇప్పటికే చాలా అభివృద్ధి చేశాం, ఇంకా చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రుస్తుంపేటలో మట్టి సేకరణ



రుస్తుంపేటలో మట్టి సేకరిస్తున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తదితరులు

**నర్సాపూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఆజ్‌కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సవాలను నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి తిరిగి కలశంలో మట్టి సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజ్‌కా అమృత్ ఉత్సవాల్లో భాగంగా స్వతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్నందున దేశంలోని పోలీస్ అమరవీరుల గుర్తుగా ఢిల్లీలో ఒక స్థూపాన్ని నిర్మించడం జరుగుతుంద న్నారు. ఈ స్థూపం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై వీర జవాన్ల పోలీస్ ఫ్రీడమ్ ఫైటర్ల ను మరొకసారి స్మరించుకుందామన్నారు. ఈ విధంగా స్మరించుకుంటు దేశంలోని ప్రతి ఇంటి నండి మట్టిని సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎల్లం, నీలి నాగేశ్, శ్రీకాంత్, పేట నాగేశ్‌గౌడ్, మల్లేష్, వెంకట్, అనిల్‌కుమార్, అనిల్, నర్సింలు, శ్రీకాంత్‌చారి, వెంకటేష్, మురళీకృష్ణ, కుమ్మరి అనిల్, సాయి, సురేశ్, అరవింద్, కార్తిక్ సాయి తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త :** నేడు మండలంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పర్యటించనున్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు పట్లోరి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. చందంపేట నుండి సూరారం వరకు బిటిరోడ్డుకు శంఖుస్థాపన, కామారం గ్రామంలో సాయి బాబ విగ్రహ ప్రతిష్టాపన, కొర్విపల్లి తండాకు బిటి రోడ్డుకు శంఖుస్థాపన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారని, సర్పంచుల, ఎంపీటీసీలు, పీఎసిఎస్ చైర్మన్లు, నాయకులు పాల్గోనాలని ఆయన కోరారు.

## రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్ ముదిరాజ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు సిద్దిరబోయిన శ్రీని వాస్ ముదిరాజ్‌ను రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులుగా నియమిస్తూ అదివారం ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు క్యాంపు కార్యాల యంలో నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్‌కు సిఎం కెసిఆర్ చైర్మన్‌గా ఉంటా రని తెలిపారు.కౌన్సిల్‌లో ఇద్దరు సభ్యులు ఉండగా సిద్దిపేట నియోజకవర్గం నుంచి శ్రీనివాస్‌ముదిరాజ్ ను నియమించినట్లు తెలిపారు. మిట్టపల్లి సర్పంచ్ గా గ్రామాభివృద్ధిలో ఆదర్శంగా నిలిచి జాతీయ స్థాయిలో గ్రామాన్ని నిలిపారని తెలిపారు. శ్రీనివాస్ ను సీనియర్ నాయకునిగా గుర్తించి బాధ్యతలు అప్ప గించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో పదవి అప్పగించిన మంత్రి హరీష్‌రావు కు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్ప గించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులుగా శ్రీనివాస్‌కు నియామకం పత్రాన్ని అందిస్తున్న మంత్రి హరీష్‌రావు

**వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి...**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వివిధ ఫంక్షన్ హాళ్ల లో అదివారం జరిగిన వివాహాల వేడుకల్లో మంత్రి హరీశ్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు. పట్టణంలోని పోలీసు కన్వెన్షన్‌హాల్‌లో చిన్నకోడూరు ఎంపిపి కూర మాణిక్యరెడ్డి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అశీర్వదించారు.రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో హాజరై నూతన వధూవరులు అఖిల్, సాహితలను, వడ్డెపల్లి దయా నంద్ ఫంక్షన్ హాల్‌లో ప్రవంతి, సంతోష్ అశీర్వ దించారు.

అలాగే తాడూరి బాల్‌గౌడ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ్ వేడుకల్లో నూతన వధూ వరులు హన్విక(రవళి) ప్రవీణ్‌కుమార్‌లను అశీర్వ దించారు. అలాగే ఇటీవల వివాహం చేసుకున్న ఎస్ఐ వడ్లకొండ హరీష్ నూతన దంపతులకు అశీస్సులు అందించారు. అలాగే పలు వివాహ్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను అశీర్వ దించారు. అయన వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు
(ఇన్‌సెట్‌లో పూజలందుకుంటున్న వనదుర్గా భవాని మాత)

### వనదుర్గమ్మను దర్శించుకున్న భక్తులు

**పాపన్నపేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** జగజ్జనని, ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. పవిత్ర శ్రావణ మాసం ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకున తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాల సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడిబియ్యం నింపి కుంకుమార్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అమ్మవారి దర్శనానికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయకమిటి బాధ్యులు, ఆలయ సిబ్బంది తగు చర్యలు తీసుకున్నారు.

కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు, సీఆర్‌టిలకు

### త్వరలో టైం స్కేల్ : ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేజీబీవీ స్పెషల్ అఫీసర్లకు, సీఆర్‌టిలకు మినిమం టైంస్కేల్ త్వరలో వస్తుం దని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పిఆర్‌టియు భవన్‌లో ఆదివారం నిర్వహించిన కేజీబీవీ స్పెషల్ అఫీసర్ల సిఆర్‌టి ఉపాధ్యా యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో పిఆర్‌టియు అధ్వ ర్యంలో మినిమం టై ం స్కేల్ వస్తుందని కేర్ టేకర్, కేజీబీల అన్ని సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు ఎల్లప్పుడు ముందుండి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్ల ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్‌గోపాల్, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు లక్కిరెడ్డి విజయ, కేజీబీవీ జిల్లా బాధ్యులు మంజుల,నంగునూర్ అధ్యక్షులు పార్థసారథి, దౌల్తాబాద్ అధ్యక్షులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

## సంగారెడ్డి బిఆర్ఎస్ అభ్యర్థిని మార్చాల్సిందే

### డిసిసిబి వైస్ చైర్మన్ మాణిక్యం

**సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సంగారెడ్డి శాసనసభ స్థానానికి బిఆర్ఎస్ అభ్యర్థి గా ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను మార్చాల్సిందే అని డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ శివారులోని ఫంక్షన్‌హాల్‌లో యువసేన ముఖ్య కార్య కర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా పట్నం మాణిక్యం మాట్లాడుతూ చింత ప్రభాకర్ కు ప్యాకేజీలు ఇచ్చే స్థాయికాదని, ప్యాకేజీకి లొంగే రకం తాము కాదని హెచ్చరించారు. అభ్యర్థిని మార్చే వారకు తమ పోరాటం ఆగదని పేర్కొన్నారు. నేడు 2వేల కార్యకర్తలో సమావేశం నిర్వహించామని, అభ్యర్థిని మార్చకుంటే 10వేల మందితో ముందుకు సాగుతామన్నారు. సంగారెడ్డి స్థానం నుంచి చింత ప్రభాకర్‌ను మార్చి తననుకాని, నాయకులు పులిమా మిడి రాజు, శ్రీహరి, ఆత్మకూర్ నగేష్‌లలో ఎవరికి ఇచ్చిన అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనులు చేస్తామ న్నారు. ఈనెల 22న తన పుట్టిన రోజున భవిష్యత్తు కార్యచరణ చూపడతానని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో అడుగులు వేస్తామ న్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదన్నారు. బిఆర్ఎస్ బిఫాం తనకే వస్తుందని ఆశా భావం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు రమేష్ మనోజ్‌రెడ్డి శ్రీధర్‌రెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ లతీఫ్, విశ్వనాథం, ప్రేమానందం పాల్గొన్నారు.




మాట్లాడుతున పట్నం మాణిక్యం

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**న్యాల్‌కల్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడిన సంఘటనలో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన హద్నూర్ పోలీసు ఠాణా పరిధిలోని రుక్మాపూర్ గ్రామ శివారులో జరిగింది. ఎస్ఐ కథ నం ప్రకారం...న్యాల్‌కల్ గ్రామానికి చెందిన సంకు చంద్రయ్య పాత ఇనుపు సామాగ్రి కొనుగోలు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. ఎప్పటిలాగే శని వారం ఝరాసంగం మండలంలోని మాచ్నూర్‌లో పనులు ముగించుకుని న్యాల్‌కల్‌కు టివిఎస్ ఎక్స్ఎల్ (టిఎస్ 15 ఈఎ 4907)పై తిరుగుప్రయాణం అయ్యాడన్నారు. రుక్మాపూర్ గ్రామ శివారులోని రాగానే ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాపడిందన్నారు. ప్రమాదంలో చంద్రయ్య తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. మృతుడి సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

### మనస్థాపంతో యువకుడి ఆత్మహత్య

**కొల్చారం, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** మనస్థాపంతో ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం కొల్చారం మండలం చిన్నఘనపూర్‌లో వెలుగుచూసింది.గ్రామానికి చెందిన నర్సు పల్లి బీరప్ప కుమారుడు నర్సుపల్లి లక్ష్మణ్(20) గ్రామానికి చెందిన మైనర్ బాలికను ప్రేమించాడు. ఇరువు పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయారు. బాలిక మైనర్ కావడతో బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు గతంలో ఇరువురిని పోలీస్‌స్టేషన్‌కు పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇరువురు మేజర్ అయ్యేవరకు వేచి ఉండాలని పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. అప్పటి నుండి ప్రేమ విఫలమైందని మనస్థాపం తో ఉన్న లక్ష్మణ్ గ్రామ సమీపంలోని గొల్లగుట్ట వద్ద చెట్టుకు ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు మృతుడి తండ్రి బీరప్ప ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

**ఆర్థిక ఇబ్బందులతో మరో యువకుడు...**

**నర్సాపూర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని తుకారాం తండాలో ఆదివారం జరిగింది. ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం... తుకారాం తండాకు చెందిన కాట్రోత్ మోహన్(30) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగి స్తున్నాడు, కాగా ఇటీవల అనారోగ్యానికి గురై కాళ్లు చేతులు సరిగా పని చేయకపోవడంతో ఇంటిలోనే ఉంటున్నాడని తెలిపారు. అయితే అనారో గ్యంతోపాటు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక జీవితంపై విరక్తి చెంది శని వారం రాత్రి నర్సాపూర్ రాయరావు చెరువులో దూకి ఆత్మహత్య చేసు కున్నాడు. కాగా మృతుడు కాట్రోత్ మోహన్ ఇంటికి ఇంతవరకు రాలేదని కుటుంబీకులు అంతట వేదికి చూడగా రాయరావు చెరువువద్ద అతని చెప్పులు కనిపించగా చెరువులో దూకాడని నిర్ధారించుకొని జాలర్లును, అగ్నిమాపక సిబ్బందితో చెరువు లో గాలించగామోహన్ చెరువు లో శవమై కనిపించాడని తెలిపారు. ఈమేరకు శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించిన అనంతర శవాన్ని భందువులకు అప్పగించారు. మృతుడి బార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

## ఎల్లప్పుడూ గణపతి ఆశీస్సులు ఉండాలి



**సంకట హర చతుర్థి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ ఛైర్మన్ శ్రీగణేష్**

బేగంపేట సెప్టెంబరు 3,ప్రభాతవార్త : సంకష్ట హర చతుర్థి సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజక వర్గం పరిధిలోని ఖార్ఖానా లోని శ్రీగణపతి దేవాలయంలో ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ ఛైర్మన్ శ్రీగణేష్ ముఖ్య అతిథిగా పాల్గొని భక్తులకు అన్నాదానం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడూ గణపతి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శ్రీగణేష్ తో పూజలు నిర్వహింపజేసారు. అనంతరం ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రదీప్, యోగా, నిఖిల్, విక్రమ్, అనిల్, విష్ణు, భిక్షపతి పాల్గొన్నారు.

## అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు పూజలు



దుండిగల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ ఆదివారం నిర్వహించిన శ్రీరాజరాజేశ్వరి, పోచమ్మ అమ్మవార్ల జాతరకు ప్రభుత్వ విప్, మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ దుండిగల్ వాసులంతా కలిసికట్టుగా ఉండి ఆలయాలు నిర్మించడం గొప్ప విషయమన్నారు. దైవ చింతనతో మానసిక ప్రశాంతత సమకూరుతుందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని అభిలషించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగపుత్రులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి: ఆదం సంతోష్



**తుకారాంగేట్ గంగపుత్ర సంఘం నిర్వహించిన తెపోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత ఆదం సంతోష్ తదితరులు**

అడ్డగుట్ట,సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: గంగపుత్ర కులస్థులు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో అభివృద్ధి చెందాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆదం సంతోష్ కుమార్ తెలిపారు. తుకారాంగేట్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గంగపుత్ర తెపోత్సవం వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నేతలు కైరం కొండ యాదగిరి, రామానుజం, నర్సింహా, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగులో అనువాదకులు పెరగాల్సిన అవసరముంది

**తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్**



**ఎలనాగ పుసకతకాలను ఆవిష్కరిస్తున్న గౌరీశంకర్, వేణుగోపాల్, నరసింహారెడ్డి తదితర అతిథులు**

రవీంద్రభారతి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : నేటి సమాజంలో తెలుగు నుండి ఆంగ్లంలోకి రచనలను అనువదించే, అలాగే ఆంగ్లం నుండి తెలుగులోకి అనువదించే వారుంటారని, కానీ రచయిత ఎలనాగ రెండువైపున నుండి అనువాదం చేసే గొప్ప భాషల పటుత్వమున్న సమర్థవంతుడన్న తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరి గౌరీశంకర్, తెలుగు సాహిత్యంలో అద్భుతమైనటువంటి సాహిత్య సృష్టి జరుగుతుందని, శతాబ్దాల నుండి వచ్చిన సాహిత్యాన్ని ఇతర ప్రచార భాషల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరమున్నా 10కిమించి తగినంతమంది అనువాదకులు తెలుగులో లేకపోవడం దురదుష్టకరమని, అన్ని భాషల్లో వందకుపైగా ఉన్నారని, తెలుగులో కూడా అంతమందిని తయారుచేయాల్సిన బాధ్యత ఎలనాగ వంటివారిమీదే ఉందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, రాగకృతి ప్రచురణలు సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖకవి డా. అమ్మంగి వేణుగోపాల్ సభాధ్యక్షతన జరిగిన ఎలనాగ రచించిన పుస్తకాల ఆవిష్కరణ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూలూరు గౌరీశంకర్ హాజరయ్యారు.

## రక్తదాతలు ప్రాణదాతలు : డా.ఎస్.మల్లారెడ్డి

నిజాంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి కోసం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని నందనవనం కాలనీలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరానికి స్థానిక యువత నుండి విశేష స్పందన లభించింది. ఈకార్యక్రమానికి బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా.ఎస్. మల్లారెడ్డి హాజరై దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఇచ్చే రక్తదానం వలన మనకి ఆరోగ్యం, ఇంకొకరికి ప్రాణదానం అవుతుందన్నారు. రక్తం కొనాల్సిన అవసరం లేకుండా, రాకుండా ఉండేలా ప్రజలందరూ పెద్ద ఎత్తున రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తాన్ని వ్యాపారం చేయకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.కె.శర్మ, నిర్వాహకులు అజయ్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, రఘురెడ్డి, రమేష్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్‌దే

**ఎమ్మెల్యే వివేకానంద్**



**అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్**

నిజాంపేట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ప్రగతియాత్ర 104వ రోజులో భాగంగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిది బాచుపల్లిలోని వివిధ కాలనీలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈసందర్భంగా క్రాంతినగర్‌కాలనీలో రూ,47.50లక్షలతో సిసిరోడ్డు, పార్కులో రూ,20లక్షలతో పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, రూ,80లక్షలతో భూగర్భడ్రైనేజీ, కెఆర్‌సిఆర్‌కాలనీలో రూ,24లక్షలతో సెంట్రల్ లైటింగ్, రూ,40లక్షలతో భూగర్భడ్రైనేజీ, బొంగులకుంట పార్కులో రూ,71లక్షలతో అభివృద్ధి, ప్రణీత్‌ప్రణవ్ అంటిలీయా నుండి మొండికుంట వరకు రూ,75లక్షల వ్యయంతో చేపట్లే స్టోరోమ్‌వాటర్ లైన్, దయ్యాలకుంట పార్కులో రూ,1కోటి అభివృద్ధి, రెయిన్‌బోకాలనీలో రూ,12లక్షలతో సిసిరోడ్డు, బ్లాక్‌డైమండ్ లేఅవుట్‌లో రూ,50లక్షలతో చేపట్టనున్న భూగర్భడ్రైనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజాంపేట నగర పాలక సంస్థను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే అన్నారు. కార్యక్రమంలో మేయర్ కొలన్ నీలారెడ్డి, కమీషనర్ రామక్రిష్ణ, కార్పొరేటర్లు విజయలక్ష్మీ, మేకల వెంకటేశ్, ఆగం రాజు, కొలన్ వీరేందర్‌రెడ్డి, బాలాజీనాయక్, సుజాత, సురేష్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు సలీం, వీరేశం, సీనియర్ నాయకులు జగన్, సునీల్‌రెడ్డి, సతీష్, దశరథ్, పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ పాషా కుటుంబానికి 25 లక్షలు చెల్లించాలి

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:హైదర్‌గూడ చౌరస్తాలో శనివారం చెట్టుకూలిన ప్రమాదంలో చనిపోయిన ఆటో డ్రైవర్ మహ్మద్ గౌస్‌పాషా కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పలు ఆటో సంఘాలు డిమాండ్ చేశాయి. అసలే ఆటో డ్రైవర్లు ఆనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని ఈ నేపథ్యంలో ఆటో డ్రైవర్ ప్రమాదంలో అక్కడికక్కడ మృతి చెందడం దురదృష్టకరమని, ఇందుకు ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని తెలంగాణ ఆటో రిక్షా డైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం, ఆమ్ ఆద్మీ పార్టీ ఆటో డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్ష మల్లేష్, అఖిల భారత అసంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ ఆటో సెక్టార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.దయానంద్ వేర్వేరు ప్రకటనల్లో ఆరోపించారు. కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవించే ఆటో డ్రైవర్ పాషా హైదర్‌గూడ నుంచి బషీర్‌బాగ్ వైపు వెళుతుండగా సిగ్నల్స్ పడటంతో ఆటోను నిలిపివేయడం జరిగిందని, అప్పుడే ఒక్కసారిగా ఫుట్‌పాత్‌పైన ఉన్న మహావృక్షం కూలి ఆటోపైన పడిందని, దీంతో తీవ్రమైన గాయాలకు గురైన పాషా అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



**వైద్యశిబిరంలో పాల్గొన తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు**

తార్నాక, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : తార్నాక ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఉమెన్స్ వింగ్ ఆఫ్ స్కాట్రా ఆధ్వర్యంలో ఆర్‌బిఎల్ బ్యాంక్ సౌజన్యంతో ఆదివారం తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి స్థానికుల నుంచి మంచిస్పందన వచ్చింది. సాదారణ వైద్య సేవలతో పాటు గైనిక్, డెంటల్, షుగర్,థైరాయిడ్,బీపీ, ఈసీజీ వంటి సేలను వైద్యులు అందజేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వందలాది మంది వైద్య సేవలను ప్రజలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్స్ వింగ్ ఆఫ్ స్కాట్రా టి.ధనలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డా. మెహన్‌రావు, స్కాట్రా ప్రధాన కార్యదర్శి ఒంప్రకాష్ తధితరులు పాల్గొన్నారు. మెడికోవర్ హాస్పిటల్స్ ఆద్వర్యంలో బీపీ, సుగర్, ఈసీజీ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో డా.రాజేష్ సుక్లా, డా.శిరీషారెడ్డి, నర్సింగ్ స్టాఫ్ మౌనిక, సంగీత, సునిల్‌కుమూర్,శశీధర్‌తో పాటు ఆర్‌బీఎల్ హెడ్ రాంమెహన్ నాయుడు, బ్రాంచ్ మేనేజర్ మహేందర్ అన్నం సిబ్బంది అనిల్ దాకా,మార్టిన్ పాల్గొన్నారు.

## 10 నుంచి ఆత్మహత్యల నివారణలపై అవగాహన సదస్సులు




**సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ మోతుకూరి రాంచందర్**

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీ నుంచి 16వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 'ఆత్మహత్యల నివారణపై అవగాహన' సదస్సులు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ తెలిపారు. జిల్లాల వారిగా ఈ సదస్సులు జరుగుతాయని సమాజంలో ఖచ్చితంగా జీవితం పట్ల అశను కల్పిస్తాయని, జీవిస్తూ మీలక్ష్యాలను సాధించుకోవడానికి మీ సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. ఆదివారం సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగిన అసోసియేషన్ రాష్ట్ర కమిటి సమావేశంలో ఆయన మాట్లాడారు. మనం నిత్యం ప్రతి చిన్న విషయానికి ఆత్మహత్యలు జరుగుతున్నట్లు వింటున్నామని, చదువుతున్నామని విచారం వ్యక్తం చేశారు. మానసిక దృఢత్వం, స్వీయ నియంత్రణలతో ప్రతి ఒక్కరూ జీవితాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అర్థంతరంగా అందమైన జీవితాన్ని ముగించుకోవద్దని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సివైఎస్ క్రిష్ణ, సంఘం రాష్ట్ర కోశాధికారి డాక్టర్ శ్రీపూజ, కార్యదర్శి ఎ.సుధాకర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శివరామప్రసాద్, వైదేహి, రేణుక లింగాల తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**



**ప్రసంగిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్**

చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమస్యలను పరిష్కరిస్తున్నామని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి హౌజింగ్ బోర్డు క్వార్టర్స్ హెచ్‌ఐజి-2, బ్లాక్3 వాసుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహ్ పాల్గొని అపార్ట్‌మెంట్ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్ట్‌మెంట్ వాసులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నిటిని ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తానని, డ్రైనేజీ సమస్య, ట్రీ కటింగ్, అక్రమ పార్కింగ్ సమస్యలను ప్రస్తావించారని, వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నాయకులు మనోహర్‌రెడ్డి, బిఆర్ఎస్ నేతలు వెంకటకృష్ణ(బబ్లూ), రమేశ్‌రెడ్డి, డివిజన్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రావులపాటిమోజెస్, దామోదర్‌రెడ్డి, న్యాయవాది రామచంద్రారెడ్డి, ఆనంద్, ప్రకాశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాల్లో మహిళలు పోటి

**జై మహాభారత్ పార్టీ అధినేత శ్రీఅనంతవిష్ణు ప్రకటన**

సైఫాబాద్, సెప్టెంబరు, ప్రభాతవార్త: జై మహాభారత్ పార్టీ వచ్చే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాలలో మహిళా అభ్యర్థులతో ఎన్నికల భరిలోకి దిగుతుందని ఆ పార్టీ ప్రకటించింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, వారిలో ఒకటిన్నర కోటి మంది మహిళా ఓటర్లు ఉన్నారని వారిలో 40 లక్షల మంది మహిళలు జై మహాభారత్ పార్టీలో సభ్యులుగా చేరారని ఈ నెల 15వ తేదీలోగా మరో కొటి 20 మంది మహిళ ఓటర్లు సభ్యులుగా, పురుషులు మరో 50 లక్షలకుపైగా చేరే అవకాశం ఉందని పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భగవాన్ శ్రీఅనంతవిష్ణు తెలిపారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీకి 60 లక్షల మంది ఓట్లు వేస్తే 60 సీట్లు వస్తాయని, తాము అధికారంలోకి రాగానే మహిళలందరికి ఒక్కొక్కరికి 200 గజాల స్థలం ఉచితంగా పంపిణి చేస్తామని, సంపూర్ణ మద్యాపాన నిషేదాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ నెల 19న మహిళ శక్తి పేరిటి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## జమిలి ఎన్నికలను వ్యతిరేకించిన లోక్‌దళ్ పార్టీ

సైఫాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యం కాదని, జమిలి ఎన్నికల నిర్వహణ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఇప్పటికే దేశంలోని ఆనేక పార్టీలు, రాష్ట్రాలు జమిలి ఎన్నికలపై వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. జమిలి విధానంతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి ఆటకం ఏర్పడుతుందని, అధ్యక్ష తరహా ఎన్నికల కోసం బిజెపి ప్రయత్నిస్తున్నదని ఆయన ఆరోపించారు.

## మంత్రి మహేందర్ రెడ్డి మర్ని ఉన్నత పదవులు అధిరోహించాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి



**మంత్రి పట్నం మహేందర్ రెడ్డిని సన్మానిస్తున్న బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు**

కంటోన్మెంట్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: భూగర్భ, వనరులు, సమాచార పౌర సంబందాల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్ రెడ్డి మరిన్ని ఉన్న పదవులు అధిరోహించాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిసి అభినందనలు తెలియజేశారు.

## పద్మశాలి శంఖారావం సభకు తరలివెళ్లిన నేతలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఛలో హైదరాబాద్ పద్మశాలి శంఖారావం సభకు గాంధీనగర్ నుంచి ఆదివారం పెద్దసంఖ్యలో పద్మశాలి కులస్తులు, నాయకులు తరలివెళ్లారు. అశోక్‌నగర్‌లోని స్వాతంత్ర్య సమర యోధుడు ఆచార్య కొండలక్ష్మణ్‌బాపూజీ విగ్రహం వద్ద ముషీరాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు గుర్రం శంకర్, ఎ.వినయకుమార్, సురేశ్, కృష్ణంరాజు, సత్యనారాయణ, దశరథ్, బొట్టు శ్రీను, శివ, నేతా శ్రీనివాస్, ఎయిర్‌టెల్ రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ఐక్యంగా పోరాడుదాం

**సీపీఎం ముషీరాబాద్ జోన్ నాయకులు**



**ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం ముషీరాబాద్ జోన్ కమిటీ నాయకులు**

ధర్నాచౌక్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త: అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేవరకు ఐక్యంగా పోరాడుదామని భోలక్‌పూర్ డివిజన్ నాయకులు ఎం.కృష్ణస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం భోలక్‌పూర్‌లోని మహాత్మానగర్‌లో ముషీరాబాద్ సీపీఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు మోడీ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, ధరలను నియంత్రిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక హామీలను గాలికి వదిలేసి, కుల మత, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజలకు, కార్మికులకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న మోడీని గద్దె దించటమే లక్ష్యంగా ముందుకుసాగుదా మని పిలుపు నిచ్చారు. డివిజన్ నాయకులు పి.రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టి.శంకర్, ఐలయ్య, టి.పుష్ప పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఎంతో విలువైంది : కొంతం దీపిక



**మోండా డివిజన్‌లో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు**

అడ్డగుట్ట, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త: ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కు ఎంతో విలువైందని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికతెలిపారు. ఆదివారం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, మారేడ్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తైన ప్రతి ఒక్క పౌరుడు ఓటర్ల జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్ కుమార్, వీరవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఓటరు లిస్ట్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త : ఓటరు జాబితాలో ఓటర్ల పేర్లు ఉన్నాయో లేదో ప్రతి ఓటరు పరిక్షించుకోవాలని బీఆర్ఎస్ పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పద్మారావునగర్ పార్కువద్ద గల పార్టీ కార్యాలయం వద్ద బూత్ కమిటీని నియమించారు. ఓటరు జాబితాను అందుబాటులో పెట్టారు. పద్మారావునగర్‌లోని బూత్‌లకు ఇంచార్జిలను నియమించారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఓటరు లిస్ట్‌లో పేర్లు లేనివారు తప్పకుండా తమతమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరమణ, లంబుశ్రీను, మహేందర్ గౌడ్, కొత్తూరు వెంకటేష్ సురేష్, ముక్కశ్రీను, శ్రీరాములు, అమృతమ్మ, దుర్గ, అనిత రెడ్డి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను సందర్శించిన కార్పొరేటర్



**పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్**

హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ ఆదివారం డివిజన్‌లోని పలు పోలింగ్ బూత్‌లను సందర్శించి అక్కడ ఉన్న బిఎల్‌ఓలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. చాలా బూతుల్లో బిఎల్‌ఓలు లేరని తెలుసుకుని ఆమె సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, మల్లేష్, పూజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటరు నమోదు చేసుకోవాలి



**కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ పులిపాటి రాజేష్ కుమార్**

చార్మినార్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటర్ లిస్ట్‌లో నమోదు చేసుకోవాలని టిపిసిసి ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటి కన్వీనర్ పులిపాటి రాజేష్ కుమార్ అన్నారు. పాతబస్తీ బహదూర్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలలో ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటర్ నమోదు కేంద్రాలను ఆయన పరిశీలించారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు కోసం శాంతియుత దీక్ష



**దీక్షలో ఉద్యమకారులు**

అల్వాల్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త: ఉద్యమకారులు కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమకారులు శాంతియుత దీక్షను చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలులో ఉద్యమకారులు ఆదివారం దీక్షలు చేశారు. మల్కాజిగిరి మెడ్చెల్ జిల్లాకు సంబంధించిన దీక్ష అల్వాల్ జెఏసి ప్రాంగణంలో జరిగింది. దీక్షకు ముఖ్య అతిథిగా ఫోరం ఛైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్‌తో పాటుగా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి ఇతరులు దీక్షలో పాలు పంచుకున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఉద్యమకారుల సంక్షేమం కోసం మానిఫెస్టోలులో సంక్షేమ బోర్డు ఏర్పాటును చేర్చాలని చీమ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జార్కండ్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలులో అమలు చేస్తున్నా పథకాలను రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్సీ బిజెపి సీనియర్ నేత రామచంద్రరావు మాట్లాడుతు ఉద్యమకారులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. నిమ్మరసం ఇచ్చి ఆయన దీక్షను విరమించప చేశారు. అంతకు ముందు ఉద్యమకారులు ఆచార్య జయశంకర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దయాకర్, రవి, ఓంకార్, బొట్టు ప్రభాకర్, గడ్డం భాస్కర్, విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## యూజిడి నిర్మాణ పనుల పరిశీలన



**అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్**

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : 124 డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో పదహారు లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రశాంతితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలో జన నివాసాలు పెటిరి డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడంతో నూతన డ్రైనేజీ లైన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, శివరాజ్‌గౌడ్, రాజిరెడ్డి, ఉమేష్, నరేందర్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి.. మరొకరికి గాయాలు

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని రాంనగర్‌కు చెందిన శివ (25),తిరుమలగిరి ప్రాంతానికి చెందిన మహేష్ (27) ఆదివారం ద్విచక్ర వాహనంపై పివి ఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రయాణం చేస్తున్నారు.పిడిపి వద్ద వీరు ప్రయాణం చేస్తున్న వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది.ఈ సంఘటనలో వాహనాన్ని నడుపుతున్న మహేష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి.ద్విచక్ర వాహనం వెనుక కూర్చున్న శివ సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.ఈ కేసును రాజేంద్రనగర్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## రామారావునగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం



**మందులు పంపిణీ చేస్తున్న ప్రేమ్ కుమార్**

కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రధాని 9ఏళ్ళ విజయవంతమైన సుపరిపాలన సందర్భంగా ఆదివారం అల్లాపూర్ డివిజన్ రామారావునగర్ నందు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు అనేక ఆరోగ్య పరీక్షలు వారికి కావలసిన ఉచిత మందులు, కంటి, ఇఎన్‌టి పరీక్షల ప్రజలకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పన్నాల హరీష్‌రెడ్డి, శ్రీనివాస్, విజయ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను కలిసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు



ఫిల్మ్‌నగర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త : డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఆదివారం నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని కలిసి ధన్యవాదాలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. డ్రాలో పట్టాలు పొందిన లబ్ధిదారులకి శనివారం ఈ మేరకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన విషయం తెల్సిందే. పట్టాలు తీసుకొన్న బంజారాహిల్స్ డివిజన్ లబ్ధిదారులు మేయర్ క్యాంప్ కార్యాలయంలో గద్వాల విజయలక్ష్మిని కలిశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాలను చూపి మురిసిపోయారు.



**నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న మంచులక్ష్మి**



సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంపిపి, తదితరులు

## సిసి రోడ్ల పనులకు భూమిపూజ

**చేర్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** మండలంలోని పాతదొమ్మాట గ్రామంలో ఎంజిఎన్ఆర్ జిఎస్ నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనులకు ఎంపిపి కర్ణాకర్, ఎంపిటీసీ, సర్పంచ్‌తో కలిసి ఆదివారం భూమిపూజ చేశారు. అనంతరం ఎంపిపి కర్ణాకర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రతి ఎంపిటీసికి రూ.10 లక్షల నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి తాండ్ర నవీన్‌రెడ్డి, ఎంపిటీసిల ఫోరం అధ్యక్షుడు గూడూరు బాలరాజు, సర్పంచ్ గాలిపల్లి సుభాషిని, నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగుల లక్ష్మి నరసయ్య, వార్డుమెంబర్లు వెలుముల నర్సింహులు, మహిళా అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



వాహనాదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ, ఎస్సై

**చేర్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆదివారం చేర్యాల పట్టణంలో పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, నెంబర్ ప్లేట్లు లేకుండా నడుపుతున్న 14 వాహనాలను గుర్తించారు.మరొకరు మైనర్ వాహనం నడుపుతుండటంతో సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి జరిమాన విధించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రశాంత్‌ను సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** గజ్వేల్ డివిజన్ వర్గల్ మండల శాకారం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న వరాల ప్రశాంత్‌కుమార్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనా వరాల ప్రశాంత్‌కుమార్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, బిఆర్ఎస్ నాయకులు వరాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

### నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని

## సిపిఎం ఆధ్వర్యంలో మోడి దిష్టిబొమ్మ దహనం

**చేర్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :** నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని చుంచనకోట గ్రామంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ మోడి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. అనంతరం సిపిఎం మండల కమిటీసభ్యుడు గొర్రె శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ పెంచినధరలను తగ్గించాలని, ప్రవేటీకరణను నిలిపి వేసి విద్యా, వైద్యాన్ని ప్రభుత్వం ప్రజలు ఉచితంగా అందించాలన్నారు. నరేంద్ర మోడిపాలనలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిపోయిందని ఉపాధి లేక ప్రజలు అల్లాడుతున్నారన్నారు. మోడి అనుసరిస్తున్న ప్రజా, రైతు వ్యతి రేక విధానాలను వెంటనే మానుకొని నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలు ఏకంచేసి పెద్దఎత్తున పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమం లో పండుగ యాదగిరి,భీమరాజు, గుంటి కనకయ్య, కొమ్ము బాలయ్య, గుడ్ల మైసయ్య, బింగిరాజు తదితరులు పాల్గొన్నారు.

### వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పోచంపల్లి

**చేర్యాల, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో జరిగిన వివాహ వేడుకలకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం స్థానిక షాదీఖాన ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల, అభిమానులను కలిసి ఆప్యాయంగా మాట్లాడారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. వారివెంట చేర్యాల ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, వైస్ ఎంపిపి తాండ్ర నవీన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, కౌన్సిలర్ ఆడెపు నరేందర్, మాజీ ఎంపిపి మేడిశెట్టి శ్రీధర్, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు గూడూరు బాల్‌రాజు, నాయకులు బందెల మహిపాల్‌రెడ్డి, నాజర్, బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్,చంద శ్రీకాంత్, బొమ్మగోని రవిచంద్రగౌడ్, ఆవుశర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బిజెపి నాయకులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 3, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు బిఆర్ ఎస్‌లో చేరుతున్న సందర్భంగ మంత్రి మల్లారెడ్డి పర్యటించారు. తుర్కపల్లి గ్రామ మాజీ సర్పంచు నీరుడి కృష్ణ కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్‌లో మంత్రి సమక్షంలో చేరారు. అదే విధంగ కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు గజాల గణేశ్, బండి రాజేశ్వర్, గొల్ల వెంకటేశ్‌యాదవ్, మధు యాదవ్, బిక్షపతియాదవ్, మల్లేశ్‌గౌడ్, నరేందర్‌ముదిరాజ్, పలువురు నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరారు. వివిధ కులసంఘాల వారు మంత్రి మల్లారెడ్డికి మద్దతు పలికారు. గజమాలతో బిఆర్ఎస్ నాయకులు మంత్రికి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎండి జహంగీర్, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, జడ్పీకోఆప్షన్ సభ్యులు జహీర్, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డిపాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**షాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేసన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది.గ్రామస్థులు, పోలీస్ ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు.... షాబాద్ మండల పరిధిలోని సంకేపల్లి గూడ గ్రామానికి చెందిన అరవింద్‌గౌడ్(42), అతని కుమారుడు జ్ఞానవింద్ గౌడ్‌లు ఆగస్టు 27వ తేదిన షాబాద్ నుండి బైక్‌పై సంకేపల్లిగూడ గ్రామానికి వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. ఈసంఘటనలో అరవింద్‌గౌడ్ తలకు తీవ్ర గాయం కాగా నగరంలోని సిటీ న్యూరో ఆసుపత్రిలో చికిత్స నిర్వహించారు. కుమారుడు స్వల్ప గాయాలతో తప్పించుకున్నాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అరవింద్‌గౌడ్ శనివారం రాత్రి మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ నరసింహను అదుపులోకి తీసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ముదిరాజ్‌లను విస్మరించిన బీఆర్ఎస్‌కు బుద్ధి చెబుతాం

## సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల జాబితాలో ముదిరాజ్‌లకు ఒక్క స్థానం కేటాయించకపోవడం అధికార పార్టీ ముదిరాజ్‌లను అవమానించడమేనని ఆసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మొక్తాల వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో దాదాపు 60లక్షల జనాభా కల్గిన ముదిరాజ్‌లకు టిక్కెట్ కేటాయించకుండా అవమానించిన బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా ఓటు బహిష్కరణ చేయాలని ఆయన తమ సామాజికవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ఆదివారం స్థానిక సంఘం ప్రతినిధులతో కలిసి మొక్తాల వెంకటయ్య స్థానిక విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ముదిరాజ్ సామాజిక వర్గ ప్రజలు చేసిన పలు త్యాగాలు చరిత్రలో ముందుంటాయన్నారు. ముదిరాజ్‌లను ఓటు బ్యాంక్‌గా పరిగణించే పార్టీలపై ఓటు బహిష్కరణతో తిరుగుబాటు చేస్తామని ఆయన హెచ్చరించారు. ముదిరాజ్ వర్గ ప్రజలు రాజకీయంగా ఎంతో చైతన్యవంతులయ్యా రని, వారికి చట్టసభలకు పంపించి తగిన గౌరవం కల్పించాలని, అందుకు అన్ని పార్టీలు ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించాలని మొక్తాల వెంకటయ్య డిమాండ్ చేశారు. కులవృత్తులపై ఆధారపడిన ముదిరాజ్‌లను మోసం చేయడానికి ప్రయత్నించే ఏపార్టీకైనా తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన తొలి విడత జాబితాలో ముదిరాజ్‌లకు ఒక్క స్థానం కల్పించకపోవడం ఆపార్టీ అధ్యక్షుడి దొరఅహంకారానికి నిదర్శనమని, బీఆర్ఎస్ పార్టీ కపట ప్రేమలకు తలొగ్గకుండా ముదిరాజ్‌లు తమ సామాజిక వర్గ బలోపేతానికి కృషి చేయాలన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మొక్తాల వెంకటయ్య

ఎన్నికల ముందు బీఆర్ఎస్‌పార్టీ ముదిరాజ్‌లకు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వాటిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 50 నుండి 60 లక్షల వరకు జనాభా కల్గిన ముదిరాజ్‌లను చట్టసభలకు పంపించే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ వర్గ ప్రజల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటుగా ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలని మొక్తాల వెంకటయ్య డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లకు ప్రాధాన్యతనిచ్చే పార్టీల వైపే మా మద్దతు ఉంటుందన్నారు. ముదిరాజ్‌లను అవమానించేలా చేసిన బీఆర్ఎస్ పార్టీకి వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని వెంకటయ్య హెచ్చరించారు. కార్యక్రమంలో ఆమనగల్లు సంఘం అధ్యక్షుడు ఎర్రవోలు యాదయ్య, వెంకటేశ్‌ముదిరాజ్, మొక్తాల సాయిముదిరాజ్ తదితరులు ఉన్నారు.



ఆమనగల్లులో యువత దరఖాస్తులను స్వీకరించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ఉచిత డ్రైవింగ్ లైసెన్సు క్యాంపుకు విశేష స్పందన

### -సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిపై ప్రశంసలు

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్సు దరఖాస్తు శిబిరానికి యువత నుండి విశేష స్పందన లభించింది. 18ఏళ్ళు నిండిన పురుషులతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో డ్రైవింగ్ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. యువత నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వానికి దరఖాస్తు చేయనున్నారు. అందుకు అవసరమైన ఆర్థికాన్ని ఐక్యత ఫౌండేషన్ భరించి లబ్ధిదారులకు ఉచితంగా లైసెన్సులు ఇవ్వనున్నట్లు రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులకు దరఖాస్తు సౌకర్యాన్ని కల్పించడం పట్ల పలువురులు కొనియాడారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అందిస్తున్న ఉచిత సేవలు ప్రశంసనీయమని పలువురులు అభినందించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఆమనగల్లు మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి బోనాల ఉత్సవాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్, అనిల్‌గౌడ్, అంబేడకర్ రాజశేఖర్, శ్రీరాములు, మైసయ్య, జంగయ్య, అలీమ్, దుడ్డు కృష్ణ, శ్రీధర్, జంతుక అశోక్, ఎంగలి ప్రసాద్, లక్ష్మణ్, నవీన్,రాజ్‌కుమార్, మహేశ్ తదితరులు ఉన్నారు.

## నర్సిములుగౌడ్ కాంగ్రెస్‌పార్టీలో చేరిక



రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన నాయకులు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ మండలం సూర్యానాయక్‌తాండ గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు టీపీసీసీ అధ్యక్షులు ఎంపి రేవంత్ రెడ్డి సమక్షంలో హైదారాబాద్‌లోని అయన నివాసంలో కాంగ్రెస్‌పార్టీలో చేరడం జరిగిందని మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్ తెలిపారు.కెసిఆర్ పాలనలో అయన కుటుంబంలో 5మందికి ఉద్యోగాలు వచ్చాయి తప్ప రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లేవన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై నమ్మకంతో అయన సమక్షంలో సూర్యానాయక్‌తాండకు చెందిన 40మంది కార్యకర్తలు పార్టీలో చేరడం జరిగిందన్నారు.సిఎం రాష్ట్రంలో ప్రభుత్వ భూములను అమ్ముతుంటే కొడంగల్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే రియల్ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లేషం, భీమయ్య గౌడ్, సంతోష్‌నాయక్, జనతానాయక్,రవినాయక్,మోతిలాల్, సూర్యప్రకాష్, వినోద్, బబ్లునాయక్, సురేష్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## మంహతీపూర్ గ్రామానికి రాకపోకలు బంద్

### -అంబులెన్స్ రావడానికి ఇబ్బంది కష్టల్లో ప్రజలు



భారీవర్షాలకు నిండుగా ప్రవాహించిన కాకరవాణి వాగు రాకపోకలకు ఇబ్బందులు

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్3,ప్రభాతవార్త:** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా శనివారం రాత్రి నుండి కురిసిన భారీవర్షంతో వాగులు నిండుగా ప్రవాహించడంతో కాకరవాణి వాగుతో పాటుగా,పలుగ్రామాల్లోని వాగులు,చెరువుల అలుగులు నిండుగా పార డంతో ప్రజల రాకపోకలకు తీవ్రఇబ్బందులు ఏర్పాడ్డాయి.మహంతీపూర్ గ్రామా నికి సమీపంలో ప్రవాహిస్తున్న కాకరవాణి వాగు వరదతో గ్రామం నుండి మండల కేంద్రంకు రాకపోకలు పూర్తిస్థాయిలో నిలిచిపోయాయి.గ్రామప్రజలకు అత్యవసర సమయంలో ప్రాణాపాయస్థితిలో అంబులెన్స్ రావడానికి ఇబ్బందిగా ఉందని, కాకరవాణి వాగుపై బ్రిడ్జి నిర్మించి రోడ్డు సౌకర్యం కల్పించాలంటూ తమ సమస్యను పలుమార్లు వికారాబాద్ జిల్లా,మండల అధికారులకు,ప్రజాప్రతి నిధులకు వినతిపత్రాలను అందించిన నేటికి తమ సమస్య పరిష్కారం కాలేదని గ్రామసర్పంచ్ మహిపాల్ ఆవేదన వ్యక్తం చేశారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 03 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మండలం మహాలింగాపురం ఫంక్షన్ హాల్లో జరుగుతున్న బాల్య వివాహాన్ని సంబంధిత అధికారులు అడ్డుకుని నిలిపివేశారు. 17 ఏండ్ల మైనర్ బాలికకు బాల్య వివాహం జరుగుతుందని చైల్డ్ హెల్ప్‌లైన్ ఇన్‌చార్జి సంతోష ద్వారా ఆదివారం సమాచారం రాగా ఆమె ఆధ్వర్యంలో ఆమెతో పాటు షీ టీం ఇన్‌చార్జి అయిన ఏఎస్ఐ సంపత్‌కుమార్, శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై సత్యనారాయణ అక్కడికి వెళ్లి విచారణ జరిపి మైనర్ బాలిక తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆ బాల్య వివాహం నిలిపివేసి మేజర్ అయిన తర్వాత పెళ్లి చేయమని సూచించారు.

## నాగిరెడ్డిగూడలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ

**మొయినాబాద్, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :** రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, టీపీసీసీ రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్ అన్నారు, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని, ఆయన పిలుపు నిచ్చారు, ఆదివారం మండల పరిధిలోని నాగిరెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, నూతన కమీటిని ఏర్పాటు చేశారు, గ్రామ నూతన అధ్యక్షుడు ఎర్ర విజయ్ రాజ్‌ను ఏకగ్రీవంగా తీర్మానించారు, ఆనంతరం పూర్తి స్థాయి కమిటిని ఏర్పాటుచేసి, ఆనంతరం జెండాను ఆవిష్కరించి, నూతనంగా పార్టీ కార్యాలయన్ని, శాబాద్ దర్శన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు, అటు తరువాత నూతనంగా ఎన్నికయిన వారికి నియామక పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా హాజరయిన శాబాద్ దర్శన్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని అన్నారు, ప్రతి ఒక్కరు గ్రామా స్థాయిలో గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు, ఏ గ్రామానికి ఆ గ్రామం పట్టిషంగా పార్టీ, నిర్మాణాన్ని, కార్యకర్తలను తయారు చేయాలని, గ్రామ స్థాయిలో పార్టీ, పునాదులు నిర్మాణమయితాయన్నారు, గ్రామ స్థాయిలో పార్టీకి బలం ఏర్పడితే గెలుపు మనదే అవుతుందన్నారు, ప్రస్తుతం ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజా వెతిరేక విధానాలు, ప్రజా సంక్షేమంలేని పథకాలు, మనం ఆయుదం లా మార్చుకోవాలన్నారు, రాష్ట్రంలో ముఖ్యమంత్రి రైతులకు పెట్టుబడి సహాయాన్ని ఇస్తు, రైతులు పంటకు వేసే ఎరువుల్లో ధరలు పెంచి, లాభం గడిస్తున్నాడని, పూర్తిగా ఇప్పటికి రైతు రుణమాఫి జరగలేదన్నారు, ప్రజా పాలన అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్, విఫలమయ్యారన్నారు, ఆనంతరం కొత్త కమిటికి సన్మానించారు, ఈ కార్యక్రమంలో పిఎసీఎస్ చైర్మెన్ చెంద్రారెడ్డి, జిల్లా ఎంపీటీసిల ఫోరమ్, పట్నం రాంరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా అధ్యక్షులు నారాయణపురం మహేందర్ ముదిరాజ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జంగారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, బోక్క వెంకట్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు మర్రి రవిందర్ రెడ్డి, జంగయ్య, అనంతరెడ్డి, మహేందర్ రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, రాజు గౌడ్, బంటు సంజీవ, సుధాకర్, ఎర్ర విజయ్‌రాజ్, సుకుమార్, శ్రీకాంత్ రెడ్డి, సంతపూరం శ్రీనివాస్, ఎస్, రవి, ఎస్, ఆశోక్, మహేందర్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు,

## మృతుడి కుటుంబానికి చేయూత



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

**కొత్తూర్, సెప్టెంబర్ 3. ప్రభాతవార్త :**

గత మంగళవారం కరెంట్ షాక్‌గురై ఉస్మానియాలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిన పవన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ చొరవతో ఆర్థికసహాయం అందింది. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో భవాని నగర్‌లో బాలరాజు అనే వ్యక్తి ఇంటిపై ఎక్కి ప్లంబర్ పని చేస్తుండగా పవన్ విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. దీంతో అతని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే శరీరం 55శాతం కాలిపోవడంతో అతడు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్‌యాదవ్ చొరవ తీసుకుని రూ.2.5 లక్షల సహాయం అందేలా ఇంటి యజమానిని ఒప్పించారు. అంతేకాకుండా అంత్యక్రియల కోసం మరో రూ.20వేలు ఇప్పించారు. అలాగే విద్యుత్ శాఖ నుంచి పరిహారం వచ్చేలా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌తో మాట్లాడి కృషి చేస్తానని చైర్‌పర్సన్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

**దౌల్తాబాద్, సెప్టెంబరు 3 ( ప్రభాత వార్త):** మండల పరిధిలోని తిర్మాలాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హాజర య్యారు. అదే విధంగా తిర్మాలాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను పరిశీలించి, సమస్యలపై ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. నాగసార్ గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘట్‌కేసర్ వడ్డెర సంక్షేమ సంఘం ఎన్నిక





నియామకపత్రం అందజేస్తున్న మండల వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ బాలాజీనగర్, కొండాపూర్ వడ్డెర కుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడలో ఆదివారం జరిగిన సమావేశంలో మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్ ఆధ్వర్య ంలో నూతన కమిటీని నియమించారు. ఘట్‌కేసర్ బాలాజీనగర్, కొండాపూర్ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మక్కల శంకర్, ఉపాధ్యక్షులుగా పిట్ల తిమ్మయ్య, ప్రధానకార్యదర్శిగా పల్లపు రాజ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా దాసర్ల వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్లుగా పల్లపు శంకర్, మక్కల కుమార్, కోశాధికారిగా మక్కల మహేశ్, ఉపకోశాధికారిగా కుంభం మల్లిక, ముఖ్యసలహాదారులుగా మక్కల మహంకాళీ, మక్కల శ్రీరాములు, పిట్ల రంగయ్య, దేరంగుల అంజయ్య, రాపోలు యాదగిరి, మక్కల మైసయ్య, అలకుంట్ల ఎల్లప్ప, ప్రచారకార్యదర్శులుగా సంపంగి యాదగిరి, ఒర్సు శ్రీశైలం, ఒర్సు బాబు, పల్లపు మల్లేశ్, కార్యవర్గసభ్యులుగా వరికుప్పల మహేశ్, బొంత బాబు, మక్కల మల్లేశ్, దేరంగుల నరేశ్, పల్లపు బాలక్రిష్ణ, ఆలపట్ల విరేశ్, రాపోలు రాము, పల్లపు బాలరాజులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు శంకర్‌కు మండల అధ్యక్షులు వెంకటేశ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేసి సంఘం బలోపేతం, సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. నూతన కమిటీ మండల అధ్యక్షులు శివరాత్రి వెంకటేశ్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.



నూతన కమిటీ సభ్యులకు నియామకపు పత్రాలను అందజేస్తున్న తాలుక నాయకులు

## మాదాసి కురువ గ్రామ కమిటీ ఎన్నిక

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 3,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుర్రంపల్లి గ్రామంలో ఆదివారం మాదాసి కురువ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పెద్ద కురువ అంజయ్య, ఉపాధ్యక్షుడిగా బైరంపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా సుందు మల్లేష్, సంయుక్త కార్యదర్శిగా సంగెం బీరయ్య, కోశాధికారిగా పులిమామిడి గణేష్, గౌవర అధ్యక్షులుగా పెద్ద కురువ కృష్ణయ్య, పెద్ద కురువ గోపాల్, బైరంపల్లి లక్ష్మయ్య, అంజయ్య, రాములులతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం తాలుక అధ్యక్షుడు విఠలయ్య, జిల్లా కన్వీనర్ ఎమ్మె సత్యయ్య, అంజనేయులు, బీరప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



అంతర్గత మురుగు కాలువ పనులు ప్రారంభిస్తున్న జడ్పిటీసి, సర్పంచ్‌లు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 03,(ప్రభాతవార్త):** ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటీసి బంగారు స్వరూప అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో సర్పంచ్ బాలమణితో కలిసి అంతర్గత మురుగు కాలువ పనులను ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ గ్రామసులందరు ఐఖ్యంగా ఉండి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుచుకోవాలని ఆమె పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాములు, గోపాల్, బుచ్చయ్య, బాల్‌రాజు. కృష్ణయ్య, సత్యయ్య, హన్మంతు, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన కంటి వైద్య శిబిరం



కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ బాల్‌రాజు

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 03,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. షాద్‌నగర్ వెనిషియా కంటి ధవాఖన వారి సహకారంతో గ్రామంలో ఉచిట కంటి వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ రాపోలు బాల్‌రాజు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు ఉచితంగా కంటి వైద్య చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.గ్రామానికి చెందిన 74మందికి కంటి పరీక్షలు చేసినటున ఆయన తెలిపారు. అవసరమున్న వారికి ఈ నెల 10వ తేది నుంచి 20వ తేది వరకు తక్కువ ఖర్చుతో అపరేషన్లు చేయనున్నట్లు అసుపత్రి డాక్టర్లు సంతోష్, స్వాతిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సత్యప్రమోద్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**ఆమనగల్లు, సెప్టెంబర్03, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన వ్యాపారవేత్త బికుమాండ్ల జంగయ్యగుప్త వృద్ధాప్యంతో కన్నుమూశాడు. ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. జంగయ్య కుమారులు లయన్ బికుమాండ్ల యాదయ్యగుప్త, బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, కుటుంబసభ్యులు తిరుపతయ్యగుప్తలను పరామర్శించారు. వ్యాపార రంగంలో బికుమాండ్ల జంగయ్య ఎంతో ఖ్యాతి సంపాధించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ పట్టణ అధ్యక్షుడు పత్యనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నిరంజ్‌గౌడ్, ఉప్పల రాములుయాదవ్ తదితరులు ఉన్నారు.

## అమ్మాయి చదువుకు ఆర్థిక సహాయం

### రూ.15వేలు అందించిన కమ్మ మహిళా సేవా సమితి

**షాద్‌నగర్, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణానికి చెందిన ఓ అమ్మాయి చదువుకు షాద్‌నగర్ కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు ఆదివారం రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వ్యాపారం నిర్వహించుకునే పట్టణానికి చెందిన శివకుమార్ తన కుమార్తె చదువుకు ఫీజులు కట్టలేని స్థితిలో ఉండటాన్ని తెలుసుకున్న కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు ఇందిరాదేవి పాతూరి, శ్రీదేవి మండవ, శివకుమారి మలినేని, అరుణ పాతూరి, మంగాదేవి పినపాక తదితరులు కలిసి అమ్మాయి చదువు కోసం తమ వంతుగా 15వేల ఆర్థిక సహాయం అందజేసి తమ మంచి మనస్సును చాటుకున్నారు. అమ్మాయిని ఏదో రకంగా చదివించి ఉన్నతమైనా స్థానంలో నిలపాలని తాపత్రాయం పడుతున్న ఆ తండ్రి వీరు అందించిన ఆర్థిక సహాయం కొంత ఆసరా అవుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవ్వుల రమాదేవి, పొల్లకి పావని, కొంచగంటి స్రవంతి, వాణి మకినేని, విజయ ఎడ్ల, బోలినేని శ్రీదేవి, లత నువ్వుల, ఉదయ పాతూరి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న కమ్మ మహిళా సేవా సమితి సభ్యులు

